COMMISSIONER OF COLLEGIATE EDUCATION
GOVERNMENT OF ANDHRA PRADESH
**GOVERNMENT DEGREE COLLEGE – RAJAMPETA**



**ANNAMAYYA DT.**

# NEWS LETTER

GOVERNMENT DEGREE COLLEGE

RAJAMPETA

AUGUST
2025

NEWS LETTER **TELUGU** FOR THE MONTH OF AUGUST-2025

“NEWS PAPERS ARE THE WORLD’S MIRRORS”



**డా.బి.పురుషోత్తమ్,** M.Sc., B.Ed., Ph.D.

**ప్రిన్సిపాల్**




**కళాశాల అధ్యాపక సిబ్బంది**

# విషయ సూచిక

## సంపాదక వర్గం

డా.బి.పురుషోత్తం,
ప్రిన్సిపాల్,
ప్రధాన సంపాదకులు.

యమ్.జయచంద్ర బాబు,
IQAC కోఆర్డినేటర్, గణితం ఉపన్యాసకులు.

శ్రీ చాన్ బాష,
ఆంగ్లోపన్యాసకులు,
ఆంగ్ల సంచిక సంపాదకులు.

శ్రీ బి.నాగరాజ,
అధ్యాపకులు, తెలుగు విభాగం.
తెలుగు సంచిక సంపాదకులు.

శ్రీ నరేష్ బెహేరా,
అధ్యాపకులు, కంప్యూటర్ విభాగం,
శిరీష 1st BCom(C.A.)
విద్యార్థి కన్వీనర్

| నెల ఆగష్టు | సంవత్సరం 2025 |
|---|---|
| **Contents** | **Page No:** |
| **1.సిబ్బంది విజయాలు (అవార్డులు మరియు విజయాలు)** | |
| **2.విద్యార్థుల విజయాలు (అవార్డులు మరియు విజయాలు)** | |
| **3.ప్రజా సంబంధ విశేషాలు (తరగతి యేతర)** | 5 |
| **4.విషయ విభాగ వార్తలు** | 7 |
| **5.క్రీడలు మరియు NCC సంబంధ కార్యకలాపాలు** | 11 |
| **6. పత్రికా ప్రచురణ వార్తలు** | |
| **7.సాహిత్య విభాగం** | 16 |

## ఆగస్టు నెలలో జరిగే అన్ని ఈవెంట్‌ల గురించి ప్రిన్సిపాల్ సంక్షిప్త అవలోకనం



డా.బి.పురుషోత్తమ్

M.Sc., B.Ed., Ph.D.

ప్రిన్సిపాల్

**ప్రిన్సిపాల్ డెస్క్ నుండి (అన్ని ఈవెంట్ ల సంక్షిప్త అవలోకనం) :**

**2025 ఆగస్టు** నెలలో మా కళాశాల పాఠ్యాంశాలలో ప్రగతిశీలత, పాఠ్యేతర అంశాల పట్ల విస్తృతమైన కృషికి, కళాశాల అభివృద్ధికి నేను మా సిబ్బంది ప్రతినెలా సానుకూలంగా ఆలోచిస్తామని ఆశిస్తున్నాను. సిబ్బంది మరియు విద్యార్థులు సాధించిన విజయాలు ఈ న్యూస్ లెటర్ ఎడిషన్ లో చేర్చబడ్డాయి

| ఆగస్టు-3 | ఆగస్టు-9 |
|---|---|
|   |   |
| అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం | రక్షాబంధనం |

# ప్రజాసంబంధ విశేషాలు మరియు తరగతి యేతర విశేషాలు

## 01-08-2025 శక్తి యాప్ వినియోగం పై అవగాహన







శక్తి యాప్ వినియోగం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్థానిక పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా విద్యార్థులే కాక పురుష విద్యార్థులు కూడా ఈ యాప్ గురించి తెలుసుకోవాలని వారు సూచించారు. ఇంకా శక్తి యాప్ ఇన్స్టాల్ చేసుకోని విద్యార్థుల చేత వారు ఇన్స్టాల్ చేయించి దాని వినియోగం గురించి వివరించారు.

## 04-08-2025 గ్రంథాలయానికి "క్యాట్" పుస్తకం వితరణ




విద్యార్థులకు క్యాట్ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను ఫిజిక్స్ అధ్యాపకులు శ్రీ శివరామిరెడ్డి గారు గ్రంథాలయానికి వితరణ చేశారు. దాతల నుండి సేకరించిన పుస్తకాలను వారు వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వైస్ ప్రిన్సిపాల్ వెంకట నరసయ్య గారు, డా.ఆదినారాయణ గారు, సి.విజయభాస్కర్ గారు, సి.భాస్కర్రావు గారు, శివలక్ష్మి గారు తదితరులు పాల్గొన్నారు.

## 21-08-2025 కళాశాలలో మెగా జాబ్ మేళా





ఆగష్టు 21 తేదీ గురువారం కళాశాలలో మెగా జాబ్ మేళా విజయవంతంగా జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా జరిగిన ఈ జాబ్ మేళాలో పది కంపెనీలు పాల్గొన్నాయి . కాగా ఈ జాబ్ మేళాలో వివిధ ప్రాంతాల నుండి సుమారు 210 మంది ఉద్యోగార్థులు హాజరయ్యారు . వీరిలో నైపుణ్యం కలిగిన 71 మంది ఉద్యోగాలకు అర్హులు అయ్యారు. వారికి నియామక పత్రాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ ఎంప్లాయ్ మెంట్ ఆఫీసర్ దోణప్ప గారు, డిస్ట్రిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ డి .నాగార్జున గారు, ఎ.పి.యస్.డి.సి. సీడాప్ స్టాఫ్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




## 23-08-2025 యస్.సి., యస్.టి. అట్రాసిటి యాక్ట్ పట్ల అవగాహన కార్యక్రమం






కళాశాలలో యస్.సి., యస్.టి. అట్రాసిటి యాక్ట్ పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు విద్యార్థులు యస్.సి., యస్.టి. అట్రాసిటి యాక్ట్ పట్ల అవగాహన కలిగిఉండాలని చెప్పారు. మూడవ జిల్లా అదనపు న్యాయమూర్తి యస్.ప్రవీణ్ కుమార్, బార్ అసోసియేషన్ మెంబర్, సాంఘీక సంక్షేమ అధికారి హేమ కుమారి, ఎ..యస్.పి. మనోజ్ రామనాథ్ హెగ్డే తదితరులు పాల్గొన్నారు.

# విషయ విభాగ వార్తలు

## 04-08-2025 కళాశాలలో నేత్ర పరీక్షల నిర్వహణ








కళాశాలలో ఆగష్టు 4వ తేదీ సోమవారం విద్యార్థులకు మరియు సిబ్బందికి నేత్ర పరీక్షలు నిర్వహించడం జరిగింది. స్థానిక అగర్వాల్ నేత్ర వైద్యశాల అధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వైద్య సిబ్బంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను సూచించారు. కంటి జాగ్రత్తల పట్ల అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు వైస్ ప్రిన్సిపాల్ వెంకట నరసయ్య గారు కంటి పరీక్షలు చేయించుకున్నారు.






# 20-08-2025 విద్యార్థులకు బృంద చర్చా కార్యక్రమం నిర్వహణ









కళాశాలలో విద్యార్థులకు బృంద చర్చా(Group Discussion) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆంగ్లం, హిందీ, తెలుగు, హిస్టరీ, ఎకనామిక్స్ విభాగాలు ఈ చర్చా కార్యక్రమంలో పాల్గొన్నాయి. "కృత్రిమ మేధ – నేటి కాలంలో దాని ప్రభావం" అనే అంశంపై విద్యార్థులు చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.








## 12-08-2025 జాతీయ గ్రంథాలయ దినోత్సవం కార్యక్రమం నిర్వహణ







గ్రంథాలయోద్యమ పితామహుడు యస్.ఆర్.రంగనాథన్ జయంతి  సందర్భంగా కళాశాల లైబ్రరీలో  కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లైబ్రరి ఇంచార్జ్ యస్.భాస్కర్ రావు గ్రంథాలయం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుకోడానికి అవసరమైన పుస్తకాల నిధి అని కావున ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకట నరసయ్య గారు, సిబ్బంది బి.నాగరాజ, రవీంద్ర బాబు గారు, నగేష్ బాబు గారు, ఒ.గీత గారు, మాలతి గారు తదితరులు పాల్గొన్నారు.

## 21-08-2025 ఎకనామిక్స్ విభాగం అతిథి ఉపన్యాస కార్యక్రమం










కళాశాలలో ఎకనామిక్స్ విభాగం అధ్వర్యంలో అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యల్.ఐ.సి.ఆఫీసర్ రాఘువ రెడ్డి అతిథి ఉపన్యాసకులుగా విచేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు “భారత దేశంలో ఆర్థిక మాంద్యం” అన్న అంశంపై ఉపన్యసించారు.


Amrit Kaal
2ND NATIONAL SPACE DAY
BY
भारत अंतरिक्ष शिक्षा अनुसंधान केंद्र
THIS IS TO CERTIFY THAT
L.RAJA MOHAN REDDY
FROM
GOVERNMENT DEGREE COLLEGE, RAJAMPETA
HAS ATTENDED THE 2ND NATIONAL SPACE DAY CELEBRATION WHICH WAS CONDUCTED BY BHARAT SPACE EDUCATION RESEARCH CENTRE ( भारत अंतरिक्ष शिक्षा अनुसंधान केंद्र) UNDER ISTEM TO SUPPORT THE VISION OF VIKSIT BHARAT @2047 ON 23/08/2025.
जय विज्ञान, जय अनुसंधान!
NATIONAL SPACE DAY
I-STEM
Linking Researchers and Resources
Director
Bharat Space Education Research Centre
भारत अंतरिक्ष शिक्षा अनुसंधान केंद्र

ఆగష్టు 23 తేదీ భారత అంతరిక్ష శిక్షా అనుసంధాన కేంద్రం నిర్వహించిన రెండవ జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలలో పాల్గొన్నందుకు గాను కళాశాల సిబ్బంది భౌతిక శాస్త్ర అధ్యాపకులు యల్.రాజమోహన్ రెడ్డి గారికి ప్రశంసాపత్రంతో సత్కరించారు.

## 29-08-2025 తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమం నిర్వహణ







కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం దినోత్సవ కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు తెలుగు భాష యొక్క ప్రాధాన్యతను గూర్చి వివరించారు. మాతృభాష మనిషిలో ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన వైస్ ప్రిన్సిపాల్ వెంకట నరసయ్య విద్యార్థులు తెలుగు పట్ల ఆసక్తిని కనపరచాలని సూచించారు. ఈ కార్యక్రమం ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జి వి.పార్వతి గారి అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది యస్.చాన్ బాషు, బి.నాగరాజ, జె.రవీంద్ర బాబు, ఒ.గీత తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మరియు యస్.సి.సి., యస్.యస్.యస్. కార్యకలాపాలు

## 18-06-2025 “మాన్సూన్ హైజీన్” పై అవగాహన కార్యక్రమం




కళాశాలలో “మాన్సూన్ హైజీన్” పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు వాతావరణంలో వచ్చే మార్పుల వలన రకరకాల రోగాలు వస్తాయని వాటి పట్ల జాగురూకత వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం యన్.యస్.యస్. మరియు జువాలజీ విభాగాల అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో వైస్ ప్రిన్సిపాల్  వెంకట నరసయ్య గారు, సిబ్బంది శివరామి రెడ్డి గారు, చంద్రమోహన్ గారు, సుజాత గారు తదితరులు పాల్గొన్నారు.






## 28-08-2025 జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్రమం నిర్వహణ





కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు యువతలో క్రీడల ప్రాధాన్యతను గూర్చి వివరించారు. క్రీడలు ఆరోగ్యాన్ని ఇచ్చి మనిషిలో ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన వైస్ ప్రిన్సిపాల్ వెంకట నరసయ్య విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని కనపరచాలని సూచించారు. ఈ కార్యక్రమం ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జి వి.పార్వతి గారి అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది యస్.చాన్ బాష, బి.నాగరాజ, జె.రవీంద్ర బాబు, ఒ.గీత తదితరులు పాల్గొన్నారు.



# సాహిత్య విభాగం

## భ్రాతృత్వ బంధానికి రాఖీ పౌర్ణమి



యస్.కావ్య

B.A.(Eco)5th Semester

**రాఖీ** పండుగను రాజీ లేదా రాఖీ పౌర్ణమి అని కూడా పిలుస్తారు . హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగలలో ఇది ఒక్కటి. హిందూకాలెండర్ ప్రకారం శ్రవణ మాసం పౌర్ణమి రోజున ఈ పండుగ జరుపుకుంటారు. దీని ప్రకారం ఈ సంవత్సరం రక్షాబంధనం ఆగష్టు 9న వస్తుంది.   ఈ పండుగ సోదర సోదరీ మణులు అత్యంత పవిత్రంగా ఉండాలని జరుపుకునే  పండుగ ఒకరికి ఒకరు అండగా ఉంటామని భరోసా ఇచ్చే పండుగ హిందూ పంచాంగం ప్రకారం ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో పౌర్ణమి రోజున రక్షా బంధన్ పండుగను జరుపుకుంటారు.

### ఇతిహాసాలలో ప్రస్తావన




ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది శ్రీకృష్ణుల అన్నా చెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడిని శిక్షించే క్రమంలో చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతున్నప్పుడు అది గమనించిన ద్రౌపది తన పట్టు చీర కొంగు చింపి వేలికి కట్టుకట్టిందిదానికి . కృతజ్ఞతగా ఎల్లవేళ లా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామి ఇచ్చాడు అందుకు ప్రతిగా దుశ్శాసనుడి . ధురాగతం నుండి ద్రౌపదిని కాపాడుతాడుఇలా అన్న . చెల్లెల అనుబంధానికి గుర్తుగా ఈ రోజు పుండుగ జరుపు కుంటాము .

### సోదర సోదరిల అనుబంధం – సంప్రదాయం

తమ సోదరులందరు ప్రతి పనిలో విజయం సాధించాలనీ కోరుకుంటా  రు  రాఖీ కట్టిన తరువాత .సోదరిలు తమ సోదరులకు హారతి ఇచ్చి తీపి  పదార్థాలు తినిపిస్తారు. తదుపరి సోదరులు తమ సోదరిలకు బహుమతులు ఇచ్చి వారి క్షేమాన్ని కోరుకుంటారుసోదరులు తమ సోదరి .లకి జివితాంతం రక్షణంగా ఉంటామని చెబుతారు.

హిందూ, సిక్కు మరియు జైన మతాలలో ఈ పండుకకు గొప్ప ప్రాముఖ్యత ఉంది.పురాతన కాలం నుండి రాఖీ పండుగను జరుపుకుంటున్నారు. అనేక పౌరాణిక కథలలో దీని ప్రస్తావన ఉంది. దీనికి నేపథ్యం కష్టకాలంలో తమ సోదరిలను ఆదుకోవడానికి ఈ ఆచారం వచ్చిందంటారు.

## గ్రీకు వీరుడిని కాపాడిన రక్షా బంధన్

గ్రీకు వీరుడు అలెగ్జాండర్ అంటేనే ప్రపంచ విజేత అనే పేరుంది. ఇతడిని రాఖీ కాపాడింది అని అంటే అది అతిశయోక్తి అనిపించవచ్చు గాని ఈ గాధ కూడా ప్రచారంలో ఉంది. అలెగ్జాండర్ ప్రపంచ దండయాత్రకు బయలుదేరాడని తెలుసుకున్న అతని భార్య భారత దేశంలో పురుషోత్తముని వలన తమ భర్తకు హాని కలగవచ్చని భావించింది. దీనితో రక్షాబంధన్ ఆచారం ప్రకారం సోదరిలు ఏమి అడిగినా తమ సోదరులు తీరుస్తారన్న విషయం ఆమెకు తెలిసింది. దీనితో భర్తకు తెలియకుండా అలెగ్జాండర్ భార్య ముందుగా భారత దేశానికి వచ్చి పురుషోత్తముడిని కలిసి అతనికి రాఖీ కట్టి తన అభ్యర్ధనను తెలిపింది. ఆమె కోరికను మన్నించి అలెగ్జాండర్ భారత్ పై దండెత్తినపుడు పురుషోత్తముడు అతనిని ఏమీ చేయకుండా వదిలేశాడని అంటారు.

## శ్రీ మహావిష్ణువు –బాలి చక్రవర్తి గాధ

శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితో పాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీ మహాలక్ష్మి వెళ్లి బలి చక్రవర్తికి రక్షాబంధనం కట్టి తన భర్తను వైకుంఠానికి తీసుకొని పోతుంది. అందుకే రక్షా బంధానికి ఇంట ప్రాధాన్యత ఏర్పడిందని అంటారు.

## ముగింపు

ఈ విధంగా సోదరీ సోదరుల బంధాన్ని తెలిపే రాఖీ పండుగ ప్రాధాన్యతను గురించి చెప్పవచ్చును.

# స్నేహబంధం



కె.సరళ

B.A.(Eco)5th Semester

**అనగనగా** ఒక ఊరిలో ఒక బడి ఉండేది. ఆ బడిలో మంజుల అనే ఒక అమ్మాయి 3వ తరగతి చదువుతున్నది. అదే బడిలో గీత అనే మరొక అమ్మాయి ఆ తరగతిలోనే చేరింది. అప్పటి నుంచి మంజుల, గీత ఇద్దరు మంచి స్నేహితులు అయ్యారు. తరువాత కలిసి ప్రతిరోజూ బడికి పోతూ అన్యోన్యంగా ఉండేవారు. వాళ్ళ ఏపని చేసినా ఇద్దరు కలిసే చేసేవాడు. బాగా కలిసి మంచిగా చదువుతూ ఉండేవారు. 5వ తరగతికి వచ్చేసరికి మంజుల వాళ్ళ తల్లితండ్రులు విదేశాలకు వెళ్ళిపోయారు. దానితో మంజుల వాళ్ళ అమ్మమ్మ దగ్గరకి వెళ్ళి అక్కడ 5వ తరగతిలో బడిలో చేరింది. ఇక్కడ పాఠశాలలో ఉన్న గీత తన స్నేహితురాలిని తలుచుకుంటూ బాధ పడుతూ ఉండేది.

7వ తరగతి చదువుకుంటుండగా మంజుల వాళ్ళ అమ్మ, నాన్న విదేశాల నుండి ఇంటికి వచ్చారు. మంజుల తిరిగి గీత చదివే అదే పాఠశాలలో వచ్చి చేరింది. ఈ విషయం తెలుసుకున్న గీత చాలా సంతోషపడింది. తరువాత గీత మళ్ళీ మంజుల కోసం వచ్చి ముందు ఉన్న పాఠశాలలోనే చేరింది. అప్పటినుంచి ఇద్దరు కలిసి చదువుకుంటూ ఆడుకుంటూ. పాడుకుంటూం సంతోషంగా ఉండేవారు. ఇప్పుడు వాళ్ళు ఇద్దరు 8 వ తరగతి చదువుతున్నారు. 8వ తరగతిలో ఆడుతూ పాడుతూ అల్లరి చేస్తూ సంతోషంగా సాగిపోయింది. 9వతరగతి ప్రారంభమైంది. కలిసి కట్టుగా ఒకరికి ఒకరు తోడుగా ఉండేవారు. అంతలో 10వతరగతి మొదలైంది. బాగా చదువు




కుంటూ ఉన్న గీత వేరొక స్నేహితురాలితో పరిచయం అయింది. మంజులకి కొత్త స్నేహితురాలు పరిచయం అయింది. ఇద్దరూ వేరు అయిపోయారు. గీత స్నేహం చేసిన అమ్మాయి గీతనుమోసం చేసేసరికి తనని బాధ పెట్టి గీతను ఏడిపించింది మంజుల . గీత ఆ అమ్మాయి నిజస్వరూపం తెలుసుకుని అమ్మయికి దూరంగా ఉన్నారు. గీత, మంజుల దగ్గరికి వచ్చి క్షమాపన కోరింది.

ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తయింది 2వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు గీత, మంజుల కలిసి ఉండేవారు కాని ఎక్కువగా మాట్లాడుకునేవారు కాదు. ఒకరిపైన మరొకనికి అనుమానపడేవారు. అనుమానమే అపార్థాలకు దారితీసింది.

గీత పై మంజలకి మంజులపై గీతకి వారి ప్రక్కన ఉన్న స్నేహితులు పై చెడ్డగా చెప్పేవారు ఇవి అన్ని నిజం అనుకొని మంజుల గీతని దూరం పెట్టడం మొదలు పెట్టింది. గీత, మంజుల ఇద్దరూ, మాట్లా దుకోవడం మానేశారు. కాని మంజులకి ఏమయిన సమస్య వస్తే గీత పరిష్కరించేది. జరిగింది మొత్తంగీత మంజులకి చెప్పి ఇలాగా నీగురించి నాకు నాగురించి నీకు అపద్దాలు చెప్పి ఇలా చేశారు అని మంజుల జరిగినది మొత్తం తెలుసుకుంది.

ఆఖరికి ఎలాగోలా సమయం చూసుకుని గీత, ముంజులకి call చేసింది జరిగింది మొత్తం చెప్పి మంజులకి గీతని విడదీయడానికి ఇలాచేశారని నీకు తెలుసుకుని మన స్నేహం ఎప్పటికి విడిపోదని ఎవరు ఎన్ని చెప్పిన చేసిన, విడదీయాలని చూసిన మనము విడిపోమని ఒకరికి ఒకరు చెప్పుకున్నారు. అప్పటినుంచి విడదీ యాలని చుసినవారి అంతు చూడడం మొదలుపెట్టారు.

**ముగింపు**

ఈ కథ మూలం ఏమిటంటే ఎప్పుడూ ప్రక్కవారిని చులకనగా చూడకూడదు. ఈర్ష్యా ద్వేషాలు ఉంటాయి కాని నమ్మకం అనేది ఒకటి ఉంటుంది. అందుకే గుడ్డిగా ప్రతి ఒక్కరిని నమ్మకూడదని, అన్న తమ్ముల అక్క చెల్లెళ్ళ మధ్య అయినా గొడవలు వస్తాయేమో గాని స్నేహబంధం ఎప్పటికీ విడిపోదు అనడానికి గీత, మంజుల కథ నిదర్శనం.

# పత్రికా ప్రచురణ వార్తలు

## కంటి చూపుపై సెల్‌ఫోన్ ప్రభావం

**రాజంపేట టౌన్ :** కంటి చూపుపై సెల్‌ఫోన్ తీవ్ర ప్రభావం చూపుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జువాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ నేతృత్వంలో అంగర్వాల్ ఐ హాస్పిటల్ బృందం విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల వల్ల విద్యార్థులకు కంటిచూపు సమస్యలు ఏవైనా ఉంటే తెలుసుకొని వైద్యం పొందేందుకు వీలవుతుందని వైద్యులు తెలిపారు. అగర్వాల్ ఐ హాస్పిటల్ ప్రతినిధులు మణికంఠ, కె.మోహన్‌కృష్ణారెడ్డి, ఎస్.బాలాజీ, అధ్యాపకులు డాక్టర్ ఎస్.చంద్రమోహన్, బి.సుజాత తదితరులు పాల్గొన్నారు.